క్లుప్తంగా

నేడు ఒంటిమిట్టకు మేడా, ఆకేపాటి రాక

ఒంటిమిట్ట : పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంగళవారం (నేడు) రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డిలు మండలానికి రానున్నారు. ఈ మేరకు రాజంపేటలోని అధికారిక ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నుంచి అందిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం 9 గంటలకు మండల పరిధిలోని సాలాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించనున్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి హాజరవుతారన్నారు. కాబట్టి ఈ కార్యక్రమాలకు మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జిలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, మండల ముఖ్య నాయకులు తదితరులు హాజరుకావాలని కోరారు.

ఆర్థిక సహాయం

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని బొంతవారిపల్లె దళితవాడకు చెందిన చౌడవరపు నరసింహులు మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ముక్కా చారిటబుల్ ట్రస్ట్ రూ.30 వేలు ఆర్థికసాయం ప్రకటించింది. సోమవారం ముక్కావారిపల్లెలో ముక్కా సాయివికాస్ రెడ్డి ఆర్థికసహాయనికి సంబంధించిన చెక్కును నరసింహులు భార్య సుభాషిణికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అరవ శ్రీధర్, వీఆర్ఏ పండు తదితరులు పాల్గొన్నారు.

బీకేఎంయూ నియోజకవర్గ అధ్యక్షుడిగా శంకరయ్య



పెనగలూరు : ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా రేవూరు శంకరయ్య ఎన్నికైనట్లు బీకేఎంయూ రాష్ట్ర నాయకులు తెలిపారు. గతంలో మండల అధ్యక్షుడిగా వ్యవహరించిన శంకరయ్యను నియోజకవర్గ స్థాయి అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాటిని పరిష్కరించి తగిన న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. అలానే నియోజకవర్గ కమిటీ సభ్యులను కూడా తొమ్మిది మందిని ఎన్నుకున్నారు.

రహదారి ఏర్పాటు చేయండి



గుంతలమయమైన కోటగడ్డ రహదారి

పుల్లంపేట : అనంతంపల్లి పంచాయతీలోని కోటగడ్డ అభయాంజనేయస్వామి ఆలయానికి వెళ్లే రహదారి వర్షం కురిస్తే ఈ రహదారిపై వెళ్లాలంటే భక్తులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చి రహదారిని ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రేపటి నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

రాజంపేట టౌన్ : స్థానిక ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు పోటీల కన్వీనర్ తులసీ, కో–ఆర్డినేటర్ ఈశ్వర్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో జరిగే ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అండర్–14, 17 విభాగంలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగ, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, త్రోబాల్, అథ్లెటిక్స్‌లో పోటీలు ఉంటాయని తెలిపారు.

సబ్సిడీ ఉలవలు పంపిణీ



రైతులకు ఉలవలను అందజేస్తున్న దృశ్యం

వీరబల్లె (రాయచోటి టౌన్) : ఖరీఫ్‌లో సాగు చేయని రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలవలు అందజేస్తున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వం అందించిన సబ్సిడీ ఉలవలను రైతులకు ఏఓ స్వామి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వీరబల్లె మండలానికి 295 క్వింటాళ్ల ఉలవలు వచ్చాయని చెప్పారు. తక్కువ వర్షపాతానికి ఉలవులు పండించుకోవచ్చుని కాబట్టి వీటిని రైతులు సద్వినియోగం చేసుకొని సాగు చేయాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కేవీపల్లె : కేవీపల్లె పంచాయతీ వడ్డిపల్లెకు చెందిన పలువురు యువకులు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 మందికి పైగా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఎంపీ మిథున్‌రెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- ఘనంగా ఎంపీ మిథున్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు
- సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



రాయచోటి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, నాయకులు



రైల్వేకోడూరు: మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల



రాజంపేట టౌన్: అల్పాహారం వడ్డిస్తున్న ఆకేపాటి

రాయచోటి : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి నియోజకవర్గంలో మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, కౌన్సిలర్లతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మిథున్ రెడ్డి అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. మిథున్ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

దర్గాలో మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ ప్రార్థనలు

రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాయచోటిలోని యూసుఫ్ షా ఖాద్రి దర్గాలో శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం రాయచోటి దర్గాలో ప్రార్థనల అనంతరం ఆమె అన్నదాన చేశారు. అభిమాన నాయకుడు ఎంపీ మిథున్ రెడ్డి ఆయురారోగ్యాలతో చల్లంగా ఉండి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ప్రార్థించినట్లు ఆమె మీడియాకు వెల్లడించారు.

ఓబులవారిపల్లె మండలంలో..

ఓబులవారిపల్లె : మండలంలోని రాళ్లచెరువుపల్లి జీవన జ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో సోమవారం లోక్‌సభ ప్యానల్ స్పీకర్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో వృద్ధులు, పిల్లలు, దివ్యాంగులు సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలానే మంగంపేట పునరావాస కాలనీలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు డీఆర్‌సీసీయా మెంబర్ తల్లెం భరత్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు, గ్రామస్తులు మధ్య ఆయన కేక్ కట్ చేశారు.

రాజంపేట టౌన్ : ఎంపీ మిథున్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను సోమవారం కౌన్సిలర్లు పెనిగిలపాటి పెంచలయ్యనాయుడు, సనిశెట్టి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక పాతబస్టాండులోని వైఎస్సార్ సర్కిల్‌లో చేపట్టిన కార్యక్రమాలకు జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి పేద ప్రజలకు అల్పాహారాన్ని స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో చొప్పా ఎల్లారెడ్డి, జెనుగు కృష్ణారావు యాదవ్, వడ్డే రమణ, దాసరి పెంచలయ్య, జీవీ సుబ్బరాజు, దండు గోపి, గోవిందు బాలకృష్ణ, జాహిద్ అలీ పాల్గొన్నారు.

చిట్వేలి మండలంలో..

చిట్వేలి : మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎల్‌వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీ మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన నాయకులు పరస్పరం తినిపించుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ మానవత ఆధ్వర్యంలో పేదలు, యాచకులకు అన్నదానం చేశారు.

మహిళలకు చీరలు పంపిణీ చేసిన ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే 1000 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం పెద్దఎత్తున అన్నదానం చేశారు. మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ రాజంపేట ఎంపీ, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి కేంద్రంలో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. నిరాడంబరంగా ఉంటూ, నిత్యం ప్రజలతో తిరుగుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన సహకారంతో రైల్వేకోడూరు నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి సాధించిందని అన్నారు.

రాయచోటి అర్బన్ : రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం రాయచోటిలో ఘనంగా జరిగాయి. మొదటగా పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని కేక్‌ను కట్ చేశారు. అనంతరం బేపారి మహమ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జమాల్‌వుల్లా షాహి దర్గాలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, ఇతర వైకాపా ప్రజాప్రతినిధులు, మైనార్టీ నేతలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమానిన నిర్వహించారు. ఇదే సమయంలో పట్టణంలోని యాచకులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.

నందలూరులో..

నందలూరు(రాజంపేట) : నందలూరులో రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాగిరెడ్డిపల్లె పంచాయతీ సర్కిల్‌లో కేక్‌ను స్థానిక సర్పంచి సూర్యనారాయణ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, పాటూరు మోహన్ రెడ్డి, మాజీ రైల్వే మజ్దూర్ యూనియన్ కార్మినేత కమాల్‌బాషా, మైనార్టీ నాయకులు కరీముల్లా, పలువురు స్థానిక యువకులు పాల్గొన్నారు.

వీరబల్లెలో..

వీరబల్లె (రాయచోటి టౌన్) : ఎంపీ మిథున్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరబల్లె మండల కేంద్రంలో సోమవారం వీరబల్లె మండల మాజీ అధ్యక్షుడు గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, రాజంపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు గాలివీటి విజయ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో పేదలకు ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పెదివీడు సర్పంచ్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాయచోటి టౌన్: వీరబల్లె మండలంలో..



ఓబులవారిపల్లె: అన్నదానం చేస్తున్న సాయికిషోర్ రెడ్డి



రాయచోటి: ప్రార్థనల్లో పాల్గొన్న జకియా ఖానం



చిట్వేలి: ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న నాయకులు



రాయచోటి అర్బన్: అన్నదానం చేస్తున్న దృశ్యం

ప్రాధాన్యతా క్రమంగా సమస్యల పరిష్కారం

రాజంపేట టౌన్ : మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రాధాన్యతాక్రమంగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 16వ వార్డులోని సుద్దగుంతల్లో సిమెంటు రోడ్డు నిర్మాణానికి చైర్మన్ సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. లోతట్టు ప్రాంతమైన సుద్దగుంతల్లో వర్షం కురిస్తే జలమయమవుతుందని, ఈ సమస్య అనేక దశాబ్దాలుగా ఉందన్నారు. అందువల్ల ఈ సమస్య పరిష్కారం కోసం సిమెంటు రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. వర్షం కురిసినప్పుడు కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై నీళ్లు నిలుస్తున్నట్లు ఆయా ప్రాంత ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఆయా ప్రాంతాల్లో నీళ్లు నిల్వవుండకుండా ఉండేందుకు అవసరమైన చోట సీసీ రోడ్డు వేస్తామని చెప్పారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు మంజూరునకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించామని అందుకు సీఎం కూడా సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలోనే మొదటి విడత నిధులు మంజూరుకానున్నట్లు తెలిపారు. పట్టణ సుందరీకరణకు ప్రణాళిక రూపొందించామని, కాస్త సమయం పట్టినా మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని పోలా స్పష్టం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మనుబోలు విజయలక్ష్మి, కమిషనర్ జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వీరభద్రుడి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే



స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులు

రాయచోటి టౌన్ : రాయచోటి భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామిని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పొలంరెడ్డి విజయ, ఆలయ ఈఓ డివి రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పొలంరెడ్డి దశరథరామిరెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం సాయంత్రం ఆలయానికి ఆయన రాగానే ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన వినాయకుడు, అఘోరలింగేశ్వరుడు, వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామ సమస్యలు పరిష్కరిస్తాం

రామాపురం : గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిట్లూరు గ్రామం పాలన్నగారిపల్లెలో మండల నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామ పెద్దలతో గ్రామంలోని నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మైనార్టీ నాయకుడు రసూల్ ఖాన్ సోదరుడు స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు రాష్ట్ర మైనార్టీ యువజన విభాగం జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, ఆంజనేయులు, మైనార్టీ యువ నాయకుడు షరీఫ్ ఖాన్, మహమ్మద్‌ఖాన్, హుసేన్‌ఖాన్, జహీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయండి

రాయచోటి అర్బన్ : 2010–11లో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలు ఆక్రమించి, విక్రయించుకున్న వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సురేష్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వారు పారిశుధ్య కార్మికులతో కలసి డీఆర్‌ఓ సత్యనారాయణను కలిసి మట్లాడారు. 2010–11లో పట్టణంలోని ఏజీ గార్డెన్ వద్ద సర్వే నంబరు 308/1 లో పారిశుధ్య కార్మికులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారన్నారు. కాగా ఆర్థిక స్తోమత లేక కార్మికులు సదరు స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోలేకపోయారన్నారు. దీన్ని అదనుగా తీసుకున్న కొందరు అక్రమార్కులు సదరు స్థలాలకు దొంగపట్టాలు తయారుచేసి లక్షలాది రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకున్నారంటూ ఆరోపించారు. ఈవిషయాన్ని పారిశుధ్య కార్మికులు పలుమార్లు రెవెన్యూ, హౌసింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే సమస్యలపై స్పందించి పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలపై విచారణ జరిపించి స్థలాలను విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి పుల్లయ్య, కార్మికులు హరిప్రసాద్, అలివేలమ్మ, సుజాత, లక్ష్మీదేవి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి



నిరసన ప్రదర్శన చేస్తున్న యర్రంగివాండ్లపల్లె దళితవాడ వాసులు

రాయచోటి అర్బన్ : తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ రామాపురం మండలం హసనాపురం గ్రామం యర్రంగివాండ్లపల్లె దళితవాడవాసులు సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజులు మాట్లాడుతూ దళితవాడలో నివాసముంటున్న 50 కుటుంబాల వారు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. దళితవాడలో ఉన్న బోరు నుంచి నీరందకపోతుండడంతో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారన్నారు. అనంతరం ఈమేరకు కలెక్టర్ గిరీషా పియస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు అంజి, సుధాకర్, దేవేంద్ర, వసంత, లక్ష్మీదేవమ్మ, శివాజీలతో పాటు పలువురు పాల్గొన్నారు.


వీధి కుక్కల పట్టివేత



వీధి కుక్కలను ట్రాక్టర్‌లో తరలిస్తున్న ప్రత్యేక బృందం

గాలివీడు : మండల కేంద్రంలో గ్రామస్తుల శ్రేయస్సు కోసం వీధి కుక్కలను ప్రత్యేక బృందంచే పట్టివేస్తున్నట్లు వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్‌రెడ్డి, సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవమ్మలు పేర్కొన్నారు. మాట్లాడుతూ మండల కేంద్రంలో వీధి కుక్కలు విచ్చలవిడిగా రోడ్లపై, వీధులలో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తుండడంతో సోమవారం మండలంలో ప్రత్యేక బృందంతో కుక్కలను పట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక్క రోజే 147 వీధి కుక్కలను పట్టుకున్నారు. కుక్కలను అటవీ ప్రాంతంలోకి తరలిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. మండల ప్రజల విన్నపం మేరకే ప్రత్యేక బృందాల ద్వారా వీధి కుక్కలను తరలించామన్నారు. వీధి కుక్కలను తరలించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కాలబైరవుడిని దర్శించుకున్న కర్ణాటక భక్తులు



రాయచోటి టౌన్ : రాయచోటి రూరల్ పరిధిలోని యండపల్లె సమీపంలో వెలసిన కాలబైరవుడిని కర్ణాటక రాష్ట్రానికి భక్తులు దర్శించుకున్నారు. సోమవారం చివరి వారం కావడంతో శ్రీ వీరభద్రస్వామి గుడికి వచ్చిన వారు స్వామి వారిని దర్శించుకున్న అనంతరం యండపల్లె వద్ద వెలిసిన కాలభైరవుడిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ఆలయ విశిష్టతను, స్థల పురాణాన్ని వివరించారు.

పేకాట స్థావరంపై దాడి

ఒంటిమిట్ట : మండల పరిధిలోని చింతరాజుపల్లి ప్రాంతంలో పేకాట స్థావరంపై దాడులు చేశామని ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట, నందలూరు, చింతరాజుపల్లి చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో ఒక్క వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. మిగిలిన వారు తప్పించుకుని పరారయ్యారన్నారు. అక్కడ లభ్యమైన 8 ద్విచక్ర వాహనాలు, రూ. 12వేల నగదును స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు.

వైభవంగా రాతిస్తంభ ప్రతిష్ఠ

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయంలో రాతి స్తంభ స్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో రూ.1.25 కోట్లతో అమ్మవారి ఆలయ జీర్ణోద్ధరణ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆలయంలో కొత్తగా 16 శిల్పాలతో కూడిన స్తంభాలను ఏర్పాటు చేయనున్నారు. ఈనేపథ్యంలో సోమవారం అమ్మవారి ఆలయంలో నూతంగా రాశిస్తంభాన్ని ప్రతిష్టించారు. ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ప్రధాన అర్చకులు శ్రీరాములురెడ్డి, అర్చకులు ఆనందరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

వీఆర్‌ఓ మృతికి ఎమ్మెల్యే సంతాపం



మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

సంబేపల్లి : వీరబల్లె వీఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు నాయుడు మృతిపట్ల ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సంబేపల్లె మండలం ఎస్.సోమవారం గ్రామం నల్లగుట్టపల్లెలో ఆంజనేయులు నాయుడు మృతదేహాన్ని సోమవారం శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకటరమణ నాయుడు, మాజీ సర్పంచ్ బట్టా ప్రభాకర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సుధాకర్ నాయుడు, రవీంద్ర నాయుడు, ఆంజనేయులు నాయుడు తదితరులు నివాళులర్పించారు.

వీఆర్‌ఓకు అధికారుల నివాళి

రాయచోటి టౌన్ : వీరబల్లె మండల కేంద్ర వీఆర్‌ఓ ఆంజనేయుల నాయుడు హత్యకు గురయ్యాడు. ఆయన ఆత్మ శాంతి కోసం మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మల్లీశ్వరి, మండల వైఎస్సార్ సీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి మాట్లాడుతూ ఆయన పేదలకు తలలో నాలుకలా వ్యవహరిస్తూ పేదవారికి ఎంతో సేవ చేశారని చెప్పారు. ఆయన మరణం తీరని లోటన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, మండల పరిషత్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై వెంటనే స్పందించండి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీధర్ రావు

పెనగలూరు : స్పందనపై వచ్చిన అర్జీలపై రెవెన్యూ సిబ్బంది వెంటనే స్పందించాలని తహసీల్దార్ శ్రీధర్ రావు అన్నారు. సోమవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఓల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనపై వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా వీఆర్‌ఓలు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే రైతులకు సంబంధించి ఎలాంటి అర్జీలు వచ్చినా వాటిపై స్పందించి రైతులను తిప్పుకోకుండా సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. పలు అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, ఆర్ఐ చంద్రమోహన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సుబ్బయ్య, వీఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : స్పందన ద్వారా వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని తహసీల్దార్ నరసింహకుమార్ కోరారు. సోమవారం స్పందన ద్వారా నాలుగు అర్జీలు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు బదిలీ చేశామన్నారు. ఆన్‌లైన్‌లకు సంబంధించి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వీఆర్‌ఓలను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్ కుమార్, వీఆర్‌ఓలు మల్లికార్జున, ధనమ్మ, రాధమ్మ, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత ఆంజనేయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

రాయచోటి టౌన్ : ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను వీరభద్రస్వామి ఆలయ మాజీ చైర్మన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేర్వేరుగా ఘనంగా సన్మానించారు. సోమవారం మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత శెట్టెం ఆంజనేయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత ఎం.ఓబుల్‌రెడ్డిని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ అవార్డు మాపై మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ బాధ్యతను గుర్తెరిగి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి భవిష్యత్తు ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుందుకు ప్రయ త్నిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వీరభద్రస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల ప్రసాద్, మైనార్టీ నాయకులు న్యూ ఆంధ్ర ముబారక్, పీఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎండీ జక్రియా బాషా, కార్యదర్శి సిబకతుల్లా, రాయచోటి అధ్యక్షుడు రెడ్డెయ్య, ఉపాధ్యాయుడు ఖతీబుద్దీన్ అసోసియేట్ అధ్యక్షుడు ఎస్ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ మాత విగ్రహ ప్రతిష్ట



అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించిన దృశ్యం

సిద్దవటం : మండలంలోని మాధవరం–1 గ్రామంలోని అమ్మవారిశాల వీధిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితుడు యేలేశ్వర గురస్వామి శర్మ వేద మంత్రాలతో అమ్మవారికి ప్రాతఃకాలపూజ, గురుపూజ, యంత్రస్థాపన, శిఖర స్థాపన, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్షుడు బియ్యపు నరసింహ ప్రసాద్, కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.